కంటి వెలుగు ఘనంగా ప్రారంభం

సాక్షి నెట్‌వర్క్ :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నగరంతో పాటు గ్రామాల్లో గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం శిబిరాలలో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన వారు ఆధార్ కార్డుతో వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమున్న వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేస్తారని తెలిపారు. 100 రోజుల పాటు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.


ధర్మారం(బి)లో కంటి వెలుగు ప్రారంభోత్సవం సందర్భంగా బతుకమ్మలతో మహిళలు, అధికారులు


వినాయక్‌నగర్ న్యూహౌసింగ్ బోర్డు కాలనీలో మహిళకు పరీక్ష చేస్తున్న వైద్యురాలు


రోగులకు మందులు ఇస్తున్న వైద్య సిబ్బంది


న్యాల్‌కల్‌లో ఎంపీపీ లత కన్నీరాంకు పరీక్షలు


మల్కాపూర్(ఎం)లో .. ఎంపీపీ బానోత్ అనూష


న్యావనందిలో.. జెడ్పీటీసీ మాన్‌సింగ్


ధర్పల్లిలో ..ఎంపీపీ సారికా రెడ్డి, అధికారులు


జక్రాన్‌పల్లిలో.. ఎంపీపీ కుంచాల విమల


మల్లారంలో ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సుమలత, వైఎస్ ఎంపీపీ అన్నం సాయిలు

క్లుప్తంగా

పంచాయతీ కార్యదర్శి బదిలీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్):మండలంలోని ఎల్లమ్మకుంట పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, నిజామాబాద్ రూరల్ మండలంలోని ముత్తకుంట గ్రామానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఎంపీడీవో లింగం గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.వెంకటేష్ స్థానంలో ఎల్లమ్మకుంటకు సిరికొండ మండలంలోని హుస్సేన్‌నగర్ జీపీ కార్యదర్శి అఖిలేష్ బదిలీపై వస్తున్నారు.

పీజీ టాపర్లకు గోల్డ్ మెడల్

నిజామాబాద్ అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా కొనసాగి రిటైర్డ్ అయిన దుబ్బ రాజం విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చారు. కళాశాలలోని యూజీ కోర్సులలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ ప్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డిని కలిసి తనవంతుగా రూ. 25 వేల నగదును అందజేశారు. దుబ్బరాజంకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

హాకీ పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ పోటీలకు తూంపల్లి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పీఈటీ నాగేష్ గురువారం తెలిపారు. నిజామాబాద్ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలుర ఎంపిక పోటీలలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విశాల్, రాజు, నవీన్, నితిన్, అరుణ్, రాహుల్, లోకేష్, జశ్వంత్, అఖిల్ ఎంపికైనట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని పీఈటీ తెలిపారు. విద్యార్థులను సర్పంచ్ బాలమణి మల్లేష్, ఎంపీటీసీ లింగం, ప్రిన్సిపాల్ సత్యం అభినందించారు.

దరఖాస్తులు బల్దియాలో అందజేయాలి

బోధన్‌టౌన్(బోధన్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు అందించే రుణాలను మీ–సేవలో దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 21న బల్దియా కార్యాలయంలో అందించాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమద్ కోరారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన చేశారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 21న సాయంత్రం 5 గంటల లోపు బల్దియా కార్యాలయంలో హార్డ్ కాపీని అందజేయాలని సూచించారు.

శివాజీ జయంతి లోపు విగ్రహాన్ని ఆవిష్కరిస్తాం

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆయన జయంతి లోపు వైభవంగా ఆవిష్కరిస్తామని ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ స్పష్టం చేశారు. శివసేన పార్టీ నాయకులు గోపి కిషన్ తెప్పించిన విగ్రహాన్ని, కొన్ని కారణాల వల్ల విగ్రహావిష్కరణ నిలిచి పోయిందని, ఆర్డీవో, ఏసీపీల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అందరితో మాట్లాడి శాంతి యుత వాతావరణంలో విగ్రహ ఆవిష్కరణ చేస్తామని పేర్కొన్నారు.

డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపిక

వేల్పూర్: మండల కేంద్రంలో గురువారం డ్రా ద్వారా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో స్థానిక రైతు వేదికలో డ్రా పద్ధతిలో 22 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్, సర్పంచ్ తీగల రాధా మోహన్, ఉప సర్పంచ్ పిట్ల సత్యం ఎంపీటీసీ మొండి మహేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మాక్లూర్: అడవి మామిడిపల్లిలో గురువారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ చింత మల్లారెడ్డి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గోదావరికి కల్యాణ లక్ష్మి చెక్కును , మోతే రాజేశ్వర్, రాణిలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రికెట్ టోర్నీ విజేత 'ఎన్‌ఎస్‌ఎఫ్ బోధన్'

ఎడపల్లి(బోధన్): జాన్కంపేట్‌లో 15 రోజులుగా జరుగుతున్న మన ఊరు– మన ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఫైనల్‌లో ఎన్‌ఎస్‌ఎఫ్ బోధన్, గుజరాత్ టైటన్స్ తలపడగా ఎన్‌ఎస్‌ఎఫ్ బోధన్ విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన ఎన్‌ఎస్‌ఎఫ్ బోధన్ టీమ్‌కు స్థానిక సర్పంచ్ సాయిలు, రూ.9999 నగదు బహుమతి అందజేశారు. అలాగే రన్నర్ గుజరాత్ టైటన్స్‌కి ఉపసర్పంచ్ విజయ్‌కుమార్ చేతుల మీదుగా రూ.5555 నగదును అందించారు. ఎంపీటీసీ మంద సంజీవ్ , ఉప సర్పంచ్ వెల్మాల విజయ్ కుమార్, సహకార సంఘం అధ్యక్షుడు మిద్ద నరేందర్, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

నూతన పరిశోధనలపై దృష్టి సారించాలి

ప్రొఫెసర్ ఉపేందర్ మన్నే

తెయూ(డిచ్‌పల్లి): యూనివర్సిటీ విద్యార్థులు చదువుతో పాటు నూతన పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించాలని యూనివర్సిటీ ఆఫ్ ఓబామా, బర్మింగ్‌హామ్ ప్రొఫెసర్ ఉపేందర్ మన్నే సూచించారు. తెలంగాణ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ కాలేజ్ సెమినార్ హాల్‌లో గురువారం ప్రొఫెసర్ ఉపేందర్ మన్నే పరిచయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలంలో విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. మానవ శరీరంలో సుమారు 30 మిలియన్ల బ్యాక్టీరియా, వైరస్‌లు ఉంటాయన్నారు. వీటిలో కొన్ని శరీరానికి మేలు చేసేవి మరికొన్ని శరీరానికి హాని చేసేవి ఉంటాయన్నారు. మెదక్ జిల్లా జోగిపేట్‌లో తన ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తయిందని, తెలుగు అధ్యాపకుడు లక్ష్మయ్య తన రోల్ మాడల్ అని తెలిపారు. ఎమ్మెస్సీ పూర్తి చేసి ఢిల్లీలోని ఐసీఎంఆర్(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్)లో సైంటిస్టుగా మలేరియా దోమలపై పరిశోధన చేశానని తెలిపారు. తెయూ వీసీ రవీందర్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో ఎంటెక్, ఎంసీఏ విద్యార్థులకు పీహెచ్‌డీలో అవకాశాలు కల్పించామన్నారు. అనంతరం తెయూ నూతన సంవత్సరం క్యాలెండర్– 2023ను ఆవిష్కరించారు. సదస్సులో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ విద్యావర్ధిని, ప్రిన్సిపాల్ సీహెచ్ ఆరతి, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఉపేందర్ మన్నే


సదస్సులో పాల్గొన్న తెయూ అధ్యాపకులు, విద్యార్థులు

ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడిగా సాయగౌడ్


సాయగౌడ్

ఖలీల్‌వాడి: అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం గురువారం నగరంలో జరిగింది. సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడిగా సీహెచ్ సాయగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కిషన్, జిల్లా ఉపాధ్యక్షులుగా రాజేశ్వర్, ఒడ్డెన్న, రాజేందర్, సహాయ కార్యదర్శులుగా గంగమల్లు, జంబు, నజీర్, కోశాధికారిగా మల్లయ్య, 18 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు సాయగౌడ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేసి అమలుకు పూనుకోవాలని, ప్రభుత్వ అన్ని రకాల మిగులు భూములు వ్యవసాయ కార్మికులకు పంచాలని, గ్రామాల్లో రిజిస్టర్ ద్వారా వ్యవసాయ కార్మికుల పేర్లు నమోదు చేసి గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. కార్మికులకు ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందించాలని, అలాగే ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం: ఆర్మూర్ బస్టాండ్‌లో ఓ వ్యక్తి అనారోగ్యంతో కదలలేని స్థితిలో ఉండడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తరలించారు. పూర్తిగా ఆరోగ్యం క్షీణించిపోవడంతో గురువారం చనిపోయాడు. ఆయనకు ఎవరూ లేకపోవడంతో దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ శ్మశానవాటికలో ఆర్మూర్ సీఐ సురేష్‌బాబు అనుమతితో అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, ఈసీ మెంబర్లు కాసుల సాయి తేజ, కానిస్టేబుల్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని వినతి

సుభాష్‌నగర్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని జాతీయ, రాష్ట్ర నాయకులపై ఒత్తిడి తేవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎంఎస్, ఎంఎస్‌ఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గురువారం బీజేపీ నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ.. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే మాదిగలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాదిగల పోరాటంలో బీజేపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. నాయకులు మానికోళ్ల గంగాధర్, యమున, పద్మ, సుధ, భూమన్న, శ్రీనివాస్, రాములు, ప్రవీణ్ మాదిగ, భరత్, గంగాధర్, గోపి పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

● ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

బోధన్‌టౌన్(బోధన్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ వ్యాఖ్యానించారు. గురువారం కంటి వెలుగు రెండోవిడత కార్యక్రమాన్ని పట్టణంలోని 14వార్డులోని మార్కెట్ యార్డులో, 18, 37 వార్డుల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు ఏవిధంగా చేస్తారు. ఏయే చికిత్సలు చేస్తారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సంక్షేమంతో పాటు వారి ఆరోగ్యమే ముఖ్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని, నిరుపేదలు అనేక మంది కంటి సమస్యలతో బాధపడుతున్నారని వారి అండగా నిలిచి ఆదుకోవడానికే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


కంటి పరీక్షల గురించి వైద్యులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే షకీల్

కార్మికుల సమస్యలు పరిష్కరించండి



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న ఎండీఎం కార్మికులు

సిరికొండ: మధ్యాహ్న భోజన(ఎండీఎం) ఏజేన్సీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజేన్సీ కార్మికులతో కలిసి తహసీల్ కార్యాలయంలో ఆయన డీటీ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు రూ.2 వేల జీతం పెంచుతున్నట్లు గత ఏడాది మార్చి 15న సీఎం ప్రకటించారని, ఇంత వరకు వేతనాలను పెంచలేదన్నారు. వంట పాత్రలు పదేళ్ల కిందట సరఫరా చేశారని, అవి చెడిపోయాయని కొత్త పాత్రలు సరఫరా చేయాలని కోరారు. కార్మికులకు ఈఎస్‌ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గ్యాస్‌ను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు బుచ్చవ్వ, రాజనర్సు, ప్రమీల, లక్ష్మణ్ పాల్గొన్నారు.

అన్నపూర్ణేశ్వరి జాతర వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ త్రీహిల్స్ బోడగుట్ట అన్నపూర్ణేశ్వరి దేవి జాతర వాల్ పోస్టర్లను ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు హైదరాబాద్‌లో గురువారం కలిశారు. ఈ నెల 21న జరిగే జాతరకు రావాలని ఎమ్మెల్యేతో పాటు జిల్లా ఒలింపిక్ సంఘం వైస్ చైర్మన్ బాజిరెడ్డి జగన్‌ను వారు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ గంగదాసు, ఉపసర్పంచ్ జనార్దన్, వీడీసీ చైర్మన్ భూమన్న, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి

పౌర హక్కుల సంఘం జిల్లా మహాసభల పోస్టర్లు

నిజామాబాద్‌నాగారం: పౌర హక్కుల సంఘం జిల్లా మహాసభల పోస్టర్లను గురువారం నగరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రతినిధి ఆల్గోట్ రవీందర్ మాట్లాడుతూ.. ఈ నెల 22న జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కేవై రత్నం ప్రసంగిస్తారని చెప్పారు. హక్కులను ప్రభుత్వాలు గౌరవించడం లేదని, కార్పొరేట్ కంపెనీలకు ఏజెంట్‌గా పనిచేస్తూ హక్కులను, చట్టాలను ప్రభుత్వాలే ఉల్లంఘిస్తుంటే న్యాయస్థానాలు కళ్లప్పగించి చూస్తున్నాయన్నారు. సభలో ప్రజాస్వామికవాదులు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.


ఆవిష్కరిస్తున్న సంఘం జిల్లా ప్రతినిధులు

ప్రభుత్వ భూమి కబ్జాపై విచారణ

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: ఈ నెల 18న సాక్షిలో ప్రచురితమైన ప్రభుత్వ భూమి కబ్జా..! అనే కథనానికి నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ చిత్రా మిశ్రా స్పందించారు. మున్సిపల్, రెవెన్యూ టాస్క్‌ఫోర్స్ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. బుధవారం సౌత్ మండల ఆర్ఐ రవి, టీపీవో వెంకటేశం ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందం వెళ్లి పరిశీలన చేశారు. ఆ భూమి ప్రభుత్వ భూమేనని నిర్ధారించారు. ఆ భూమిలో కడుతున్న అక్రమ కట్టడాల గురించి ఆరాతీశారు. రెండు రోజుల్లో భూమికి సంబంధించి పత్రాలు తీసుకువస్తామని చెప్పారని అధికారులు తెలిపారు. అనంతరం పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

బోధన్: ప్రత్యేక జిల్లా ఏర్పాటు డిమాండ్‌తో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 32వ రోజుకు చేరాయి. దీక్షలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.గంగారెడ్డి, న్యాయవాదులు సయ్యద్ అప్సర్ పాషా, సోహెల్, న్యాయవాది, గుమస్తాల సంఘ సభ్యుడు జమీర్ ఖాన్, విద్యార్థి జేఏసీ ప్రతినిధి శివకుమార్‌లు కూర్చున్నారు. సీనియర్ న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్ రావు దీక్షలను ప్రారంభించారు. పలువురు పట్టణ ప్రముఖులు, రైతు నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.


బోధన్‌లో దీక్షలో కూర్చున్న న్యాయవాదులు

బీఆర్‌ఎస్ బూత్ కమిటీ ఏర్పాటు



సిరికొండ: మండలంలోని న్యావనందిలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాన్‌సింగ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి కన్వీనర్ రమేష్‌రెడ్డి, నర్సయ్య, రవీందర్, రఘు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,900	వెండి (కిలో)	70,700
22 క్యారెట్స్	52,450	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	7	15	క్యాప్సికం	30	50
బెండకాయ	70	90	గాజరుగడ్డ	20	40
బీరకాయ	60	80	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నిసుకాయ	35	60	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్–1– వీరసింహారెడ్డి– 1.20,4.25,7.30 10.40
స్క్రీన్–2–వారసుడు– 1.10,7.30,10.40
స్క్రీన్–3– వాల్తేరు వీరయ్య –10.30,1.30 4.30,7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1–వాల్తేరు వీరయ్య –9.30,12.50,4.10 7.30,10.50
స్క్రీన్–2–వారసుడు–9.30,3.30,7.00,10.30
కల్యాణం.. కమణీయం –1.00
స్క్రీన్–3–వీరసింహారెడ్డి –9.00,4.00, 7.30 11.00 –వారసుడు –12.30
స్క్రీన్–4– వాల్తేరు వీరయ్య –10.20
వీరసింహారెడ్డి –1.40
తెగింపు –5.10,10.50
కల్యాణం.. కమణీయం–8.20

దేవి	వీరసింహారెడి
నటరాజ్	ధమాకా
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	ధమాకా
విజయ్	వారసుడు